చిత్రజగత్తు

సినిమాలలో సంఘర్షణ

ప్రతి వ్యక్తులలోనూ నవల్లోనూ సంఘర్షణ ఉంటే ఉంటుంది, లేకపోతే లేదు. కాని నాటకాలలోనూ, సినిమాలలోనూ సంఘర్షణలేకుండా జరగదు. సంఘర్షణ లేకపోతే క్లయిమాక్స్ ఉండదు, అదిలేకపోతే సినిమా రక్తి కట్టదు. ఆకారణం చేతనే సినిమా కథలలో సంఘర్షణ ప్రవేశపెడుతున్నారు. అది ఎటువంటి సంఘర్షణ, ఎలాటి సాంఘిక వాతావరణంలో అది నాగుతుంది. అందులోగల రెండు పక్షాలగల ఆదర్శాలేవి, వాటికి గల కారణాలెవ్వి-మేమిటి-ఇత్యాది ప్రశ్నలు చిత్ర నిర్మాతలను అంతగా బాధించవు.

నూటికి తొంభైశాతం సినిమాసంస్కరణ అన్నవి నాయికా నాయకుల వివాహసమస్యనుఆశ్రయించివుంటుంది. సినిమాలలో ప్రేమ వివాహాలకు తప్ప, ఇతర వివాహాలకు గణ్యత లేకపోవటం గమనించతగినది. కారణాంతరాలవల్ల విధివశాతనో, భర్యాలకి కట్టుబడో, పెద్దలమాట తీసివెయ్యలేకనో నాయికీ నాయకులలో ఒకరు ప్రేమేతర వివాహాలు చేసుకున్నప్పటికీ అది పూర్తిగా తృప్తికరమయిన వివాహంగా చిత్రింపబడదు. ప్రేమేతర వివాహం చేసుకున్నది నాయకుడైతే, వాడి పెళ్ళాం చస్తుంది. చివరకు నాయిక నాయకుల మధ్య "మాంగల్యం తంతునానేన" అయి తీరుతుంది. కర్ణాలక ప్రేమేతర వివాహం చేసుకున్నది నాయికయితే, వాడి పెళ్ళాం చస్తుంది. ఆ నాయికకు కులగోత్రాలున్నాయి! ఆమెకోసం వాళ్ళేశ్వరరావు తనవారిని "త్యాగం" చేసినా, అది విధిలేక చేసిన త్యాగమని అడుగడుగునా చిత్రం రుజువుచేస్తూనే వుంది. తండ్రిని మరిచిపోనని నాయకుడు మాటయిచ్చాడు. తల్లి మీదా, చెల్లెలి మీదా ప్రాణాలు వుంచనే వుంచాడు. చిత్రం పూర్తి అయేసరికి సంఘర్షణ అంతా ఆపోహలపై నడచినట్టు తేలిపోయింది!

ఈ విధంగా పచ్చి అబద్ధాలతో కృత్రిమ సంఘర్షణలు సృష్టించి, వాటికి అభ్యుదయపు రంగులు పూసి చిత్ర నిర్మాతలు ఆంధ్రదేశపు జన బాహుళ్యాన్ని రంజింపజేస్తున్నారు. జన బాహుళ్యం రంజిస్తున్నది!

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

నాయికి అయిన పక్షంలో దానికి విమోచనం అంటూ ఉండదు. ఒకవేళ మొగుడుపోయినా కథానాయిక విధిలేక తుదవరకూ నేనే ఉండిపోతుందిగాని నాయకుణ్ని పెళ్ళాడదు.

అయితే మనం ఒకటి జ్ఞాపకంపెట్టుకోవాలి. ప్రేమ నిత్యం; అది శాశ్వతం. పెళ్ళికి దారితీసినా తీసకపోయినా అది వొత్తి, దయువు లేని దీపంలాగా వెలుగులోనే ఉంటుంది.

చారిత్రక దృష్టితో చూస్తే ఈ పరిస్థితి మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సినిమాలో ప్రతిబింబించే సాంఘిక సంస్కృతిలో ప్రేమకూ, ప్రేమ వివాహాలకూ అగ్రస్థానం ఉండటమూ, వితంతు వివాహాలకు స్థానం లేకపోవడమూ ఆశ్చర్యకరం. ప్రేమ వివాహాలు భవిష్యత్తుకు సంబంధించినవి. అది మన సమాజంలో ఇంకా పరిపాటిగా జరగటం లేదు. వితంతు వివాహాలు ఏనాడో ఆరంభమై పరిపాటిగా జరుగుతున్నాయి. ఈ భూత భవిష్యత్తులను సినిమా నిపుణులు ఎలా సమన్వయించగలిగారు?

దీనికి కీలకం సినిమా ప్రేమలో ఉన్నది. సినిమా ప్రేమ మామూలు ప్రేమలాటిది కాదు. జంకూ, గొంకూ అనుమానమూ ఏమీ లేదు. ధన, బుద్ధి విద్యుత్తులనుమోసే మేఘాలమధ్యకొట్టే మెరుపులాగా అది నాయికానాయకుల మధ్య బ్రహ్మాస్త్రంలాగా ప్రయోగింపబడిపోతుంది. సినిమా ప్రేమికులు ఒకరినొకరు చూసి ప్రేమించుకుంటారా, ఒకరి కంఠధ్వని ఒకరు విని ప్రేమించుకుంటారా, ఈ ప్రేమ ఎలా ఏర్పడుతున్నది అని నేను చాలా పరిశోధించాను. నాకు సమాధానం దొరకలేదు. ఒకరి గుణశీలాన్ని ఒకరు ప్రేమిస్తున్నట్లు దాఖలా దొరకుతుందేమోనని కూడా పరిశీలించాను. అటువంటిది ఒకటి ఉన్నదని నిర్ధారణగా రుజువు కావటంలేదు. నేను గ్రహించగలిగినంతవరకు సినిమా ప్రేమకూ తారల స్థాయికీ మాత్రమే సంబంధం ఉంటున్నది. చిత్రంలోని ప్రముఖ స్త్రీ తార ప్రముఖ పురుష తారకు ప్రియురాలు కానిపక్షంలో సెల్లులయ్డ్‌తోంది. అంతకన్నా రహస్యం ఏమీలేదు.

కథానాయకుడు తాను ప్రేమించలేని ఏల్లను గురించి తండ్రితో ఘర్షణపడ, "నాన్నగారూ, నా ప్రాణాలైనా పడిలేస్తాయిగాని మీరు చెప్పే అమ్మాయిని వివాహం చేసుకోలేను. నన్ను పార్థం చేసుకోకండి." అంటుంటే ప్రేక్షకుడికి "ఈ యబ్బాయికి ఆ విధ్వ నటిని ప్రేమించటం యిష్టంలేదు కాబోలు," అనిపిస్తుంది. నాగేశ్వరరావు, రామారావు, జగ్గయ్యలు, సావిత్రి, జమున, కృష్ణకుమారులు నిరాకరించటం మంచేమీవి చూడమని రూఢిగా చెప్పవచ్చు.

ఇది ప్రబంధాలనాటి ప్రేమ, శకుంతలా దుష్యంతుల ప్రేమ, వరూధిని ప్రవరాఖ్యుల ప్రేమ. కనీసం విరూధిని ప్రేమ మనం నిత్యజీవితంలో ప్రేమ అనుకునేది మాత్రంకాదు. కావ్యాలలోనూ తారకుంతల చెంత ఉన్న అనసూయా ప్రియంవదలు అందంగా ఉంటే దుష్యంతుడు వాళ్ళకంటపడేవాడు. కాని అనసూయా ప్రియంవదలు లాత్తిగా "సపోర్టింగ్ ఆర్టిస్టులు..."

ఇంకొకందుకూడా సినిమా సంఘర్షణమనకు అభ్యుదయమార్గంలో, ముందుమాపు కలిగిఉన్నట్లు, శ్రమకలిగిస్తుంది. సినిమా నాయికీ నాయకులు ప్రేమించటంలో కులగోత్రాలనూ, తమ కుటుంబపు పరువు ప్రతిష్ఠలనూ తృణీకరించినట్లు కనబడతారు; ప్రేమకోసం వాటితో ఘర్షణ పడతారు. స్త్రీ పునర్వివాహాలు చిత్రించటానికి కుండే ధైర్యంలేని నిర్మాతలు యింత "విప్లవం" ఎలా చేస్తున్నారా అని మనం విస్తుపోతాం.

నిజానికి యిందులో విస్తుపోవటానికేమీలేదు. సినిమా తెరమీద కులాలేమీ లేవు. ఈసంగతి మనం "మాలపిల్ల"నాడే చూశాం. అందులో మాలపిల్లలేదు - కాంచనమాల మాత్రమే ఉన్నది. ఈ మాలపిల్ల పాత్ర తెరమీదికి వస్తూనే బసవరాజు అప్పారావుగారి గేయం "అల్లయి పదం" కిందపాకేస్తుంది. అయిదు నిమిషాలు తిరిగేలోపుగా అస్పష్టదివిని, అర్థం చేసుకుని, ఆనందిస్తుంది! "మాలపిల్ల" చిత్రంలో నిజమయిన, వాస్తవమైన మాలపిల్లనే నాయికగా చేసివుంటే ఆచిత్రం ఊరూపేరూ లేకుండాపోయి వుండేది.

నిన్న మొన్న విడుదలయిన "కులగోత్రాలు" చిత్రంలో నాయిక కృష్ణకుమారిఅయి, మంచి మంచి సైలాసులు కట్టి, ఆకర్షవంతంగా కనపడటంమాట అటుంచి, ఆ నాయికకు కులగోత్రాలున్నాయి! ఆమెకోసం వాళ్ళేశ్వరరావు తనవారిని "త్యాగం" చేసినా, అది విధిలేక చేసిన త్యాగమని అడుగడుగునా చిత్రం రుజువుచేస్తూనే వుంది.

'నువ్వా-నేనా'

కౌసల్యా ప్రొడక్షన్సువారి 'నువ్వా-నేనా' సెప్టెంబరు 28 న విడుదల అవుతున్నది.

ఇద్దరు మిత్రుల మధ్య ఒక అమ్మాయి కారణంగా వైరం జనిస్తుంది. ఈమిత్రుల్లో ఒకరిని ఆదేశపు రాకుమారి ప్రేమించింది. కాని చివరకు తాను మనసు మార్చుకోనవలసి వస్తుంది. ఈవిధంగా కథ పొడవునా "నువ్వా-నేనా" అనే ఆత్రతను ప్రేక్షకుల్లో కలిగిస్తూ పైటెంపుతో, సంగీతంతో, వినోదమిచ్చే ఈ చిత్రంలో రాజనాల, కాంతారావు, రాజశ్రీ, దేవిక, కన్నాంబ మున్నగువారు నటించారు. దర్శకుడు ఎ. శేషగిరిరావు, నిర్మాత ఎస్. భావనారాయణ, విడుదల పూర్ణా.

'శివరాత్రి మహాత్మ్యం'

'స్వర్ణగౌరి నిర్మాతలు శ్యాంప్రసాద్ మూవీస్ వారు 'శివరాత్రి మహాత్మ్యం' అనే చిత్రాన్ని కన్నడంలో నిర్మిస్తున్నారు. దీన్ని తెలుగులో కూడా నిర్మిస్తారట. 'స్వర్ణగౌరి'ని పోలిగా కన్నడంలో నిర్మించి తర్వాత తెలుగులో నిర్మించారు. రచన: పీటూరి; దర్శకత్వం: వై. ఆర్. స్వామి.

"జల్సారాయుడు" "పెళ్ళి కాని పిల్లలు" చిత్రాలు నిర్మించిన హైదరాబాద్ మూవీస్ వారు మరొక సాంఘిక చిత్ర నిర్మాణాన్ని "సారథి" స్టూడియోస్‌లో సన్నాహాలు జరుపుతున్నారు.

'సీమంతినీ కల్యాణం'

దేవిక, కాంతారావులు నాయికా నాయకులుగా, బాలకృష్ణ, మిక్కిలినేని, సూరిబాబు, రఘురామయ్య, సత్యనారాయణ, జయలక్ష్మి, సుశీల, మణి, లక్ష్మి, కనకప్రభ ప్రధానపాత్రధారులుగా నటించగా, చేలకు ఆదాయం సమకూర్చుతూ వుంటో- దాని తిరోగమనానికి దారిచిచ్చిత్తికి, దారితీస్తూ- ఏకేవో పదజాలంతో తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకుంటూ వున్నారు.

బాక్సాఫీసు మాత్రంగా చలామణి అవుతున్న తారాబలాన్ని స్టార్ వాల్యూ నిర్మాతలు విస్మరించినవాడు గాని, మన చిత్రాలలో సహజమైన వాస్తవికతకు మారు ప్రకృతి దృశ్యాలను మనం చూడలేము. ఏళ కాలంలో ఇరవై చిత్రాలకు మించి పనిచేస్తున్న అగ్రతార-పుదుమం కాల్ షీట్ ఒకరికి-మధ్యాహ్నం కాల్ షీట్ మరొకరికి-రాత్రి కాల్ షీట్ యింకొకరికి యిచ్చే విధానం అమలులో వున్నపుడు యిలాంటి పని ఒత్తిడి నెలలో 30 రోజులు వున్నపుడు - కనీసం-మద్రాసు వదిలివెళ్ళి సాతానూరు డామరాన్ కాల్ షీట్ యివ్వాలన్నా వీలుపడుతుందా? లేదు-కాబట్టి మన చిత్రాలలో సహజమైన ప్రకృతి దృశ్యాలు కొరవడి-నిర్జీవమైన సెట్టింగుల దృశ్యాలు మిగిలి పోతున్నాయి! అయితే మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా అంటూ విద్యుద్వ్యక్తిలో కోతి విధించిన ఫలితంగా ఆ మధ్యరాత్రి కాల్ షీట్ లు మాని వేశారు.

చిత్రాలు కొత్తగా వుండాలని, తాము నటించే చిత్రాలలో ప్రతి సన్నివేశం సజీవకళతో - నిండుగా, గాంభీర్యంగా, హుందాగా వుండాలని వుద్దేశంకల్గిన ఏవుత్తమ నటీనటులు కూడా తన నటనలో వైవిధ్యం తీసుకుపోవడానికి, ఏకాలంలో అధిక చిత్రాలలో నటించడం. పాప్యులారిటీలోకెగాక, పరిశ్రమలోకూడా అగ్రతారలకున్న ప్రాబల్యాన్ని అధిగమించడానికి కాల్ షీట్ యిస్తామని అంటారు. ఈ పని ఒత్తిడి అనే పదం ఏ కొద్దిమందికో అన్వయించ వచ్చును. కాని మిగతావారికి వర్తించదు. లేస్ కోట్యులకు, విద్యలవికిగా మధ్యపానానికి-బెంగుళూరు, బొంబాయి నగరాలకు వెళ్ళండుకు 'పనిఒత్తిడి' వుండదు కాని, ఏ రంగంఅయితే తమకు ఇంతటేగ ప్రతిష్ఠలు, చేలకు ఆదాయం సమకూర్చుతూ వుంటో- దాని తిరోగమనానికి దారిచిచ్చిత్తికి, దారితీస్తూ- ఏకేవో పదజాలంతో తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకుంటూ వున్నారు.

బాక్సాఫీసు మాత్రంగా చలామణి అవుతున్న తారాబలాన్ని స్టార్ వాల్యూ నిర్మాతలు విస్మరించినవాడు గాని, మన చిత్రాలలో సహజమైన వాస్తవికతకు మారు ప్రకృతి దృశ్యాలను మనం చూడలేము. ఏళ కాలంలో ఇరవై చిత్రాలకు మించి పనిచేస్తున్న అగ్రతార-పుదుమం కాల్ షీట్ ఒకరికి-మధ్యాహ్నం కాల్ షీట్ మరొకరికి-రాత్రి కాల్ షీట్ యింకొకరికి యిచ్చే విధానం అమలులో వున్నపుడు యిలాంటి పని ఒత్తిడి నెలలో 30 రోజులు వున్నపుడు - కనీసం-మద్రాసు వదిలివెళ్ళి సాతానూరు డామరాన్ కాల్ షీట్ యివ్వాలన్నా వీలుపడుతుందా? లేదు-కాబట్టి మన చిత్రాలలో సహజమైన ప్రకృతి దృశ్యాలు కొరవడి-నిర్జీవమైన సెట్టింగుల దృశ్యాలు మిగిలి పోతున్నాయి! అయితే మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా అంటూ విద్యుద్వ్యక్తిలో కోతి విధించిన ఫలితంగా ఆ మధ్యరాత్రి కాల్ షీట్ లు మాని వేశారు.

చిత్రాలు కొత్తగా వుండాలని, తాము నటించే చిత్రాలలో ప్రతి సన్నివేశం సజీవకళతో - నిండుగా, గాంభీర్యంగా, హుందాగా వుండాలని వుద్దేశంకల్గిన ఏవుత్తమ నటీనటులు కూడా తన నటనలో వైవిధ్యం తీసుకుపోవడానికి, ఏకాలంలో అధిక చిత్రాలలో నటించడం. పాప్యులారిటీలోకెగాక, పరిశ్రమలోకూడా అగ్రతారలకున్న ప్రాబల్యాన్ని అధిగమించడానికి, ఏ విధంగా ప్రయత్నాలు సాగుతుండగా (అక్కడుండి చిత్రించిన) గంభీరమయిన సముద్ర దృశ్యాలు, ఎత్తయిన పర్వతపంక్తులు, తీర్చి దిద్దినట్లుండే కొండలు వుండువుచేసే మారనిధుల చిత్రీకరణ, నీనులకు విందు జేసే పాటలు, ఇలాంటి వాటిని రంగు రంగులలో రంగరించిన చిత్రం పచ్చి ఫిలిమ్సువారి "హాంగ్ కాంగ్."

ఇంతమంచు ఇదేమో స్థలాలోనున్న "సింగపూర్" కంటే కూడా యిది మరింత హుషారుగా, మజాగా కాలక్షేపం చేయించే చిత్రమని చెప్పాలి.

ఇది పేరుకుఅపరాధ పరిశోధకచిత్రాలయినా, నిజానికికథంటే హెచ్చుగా పాటలు, సంగీతం, మనోహర దృశ్య చిత్రీకరణ, నృత్యాలు ప్రధానంగా వుంటాయి. అందువల్ల యిది మిగతా వారికికూడా యిష్టకరంగా వుంటాయి.

చెప్పటానికి కథ ఆశ్రయ వుండదు. ఇండియాలో సింగ్ (కె. ఎన్. సింగ్) అనే (బంగారు, వజ్రాలు, కరెన్సీల) దొంగపారి పుంటాడు. బక్షీ (అశోక్‌కుమార్) అనే పోలీసు ఇంటలిజెన్సు ఆఫీసర్‌కు ఈ దొంగలముఠాను పట్టుకొనే బాధ్యత అప్పగించబడింది. ఈ సందర్భంగా ఈ ముఠా మనదగ్గర రంగూన్, సింగపూర్, బాంకాక్, హోంకాంగ్‌లకుమధ్య కాంట్రాక్టులుంటుంది, ఆఫీసర్ కూడా వారిని వెంటాడుతాడు.

ఆ సందర్భంలోనే సింగ్ ముఠాస్థావరం లో ఉన్న రీటా అనే వర్తకి (బి. సరోజాదేవి) తో బక్షికి స్నేహం కలిగి గాఢమౌతుంది. కడకు ఈముఠా హాంగ్ కాంగ్‌లో దొరుకుతుంది.

పట్టుబడే ముందు కొట్లాటు, స్టీలుకుర్చీలు, హెలికాప్టర్ల పోరాటాలు ఇత్యాదయః డిటోడిటో అంతా మామూలే.

అశోక్ కుమార్, సరోజాదేవి, కె. ఎన్. సింగ్, హెలెన్, ఓం ప్రకాశ్‌లుహాస్యోచితంగానటించారు.

లిల్లీ, లిలోల నాట్యాలు ఈ చిత్రాని కొక విశేషం. సరోజ నృత్యాలుకూడా బాగున్నాయి. ఒ.పి. నయ్యార్ మధురసంగీతం, ఈస్ట్‌మన్ కలర్ దృశ్య చిత్రీకరణ దీనిని మరింత రసవంతం చేశాయి. ఫోటోగ్రఫీని ప్రత్యేకంగా మెచ్చుకోవలసి వుంది. విదేశ చిత్రాల ఫొటోగ్రఫీకి మనవాళ్ళు ఏమీ తీసిపోరని చెప్పదగినంతగా చక్కగా ఫొటోగ్రఫీ వుంది.

సరోజాదేవివంటి తారతో జంటగా అశోక్‌కుమార్ వంటి వయోధికుణ్ని వేశారంటే, అందుకు కారణం ఊహించుకోగలం. కాని, హెలెన్‌కుజోడీగా ఓంప్రకాశ్‌ను చేయడం, సరసాలు చేయించటం రసయుక్తంగా యుండదేమో.

అయినా ఆగ్నేయాసియా దేశాలలోని సుందరదృశ్యాలను ఎంతో ముచ్చటగా చిత్రించిన ఈచిత్రం తప్పకుండా మాచి ఆనందించవలసినట్టిదే!

విడుదల: వాణీ ఫిలిమ్స్.

పచ్చి ఫిలిమ్స్ వారి హాంగ్ కాంగ్

అందాలు చిందే సుందరీమణుల నృత్యాలు, నేత్ర పర్వం చేసే ప్రకృతి దృశ్యాలు, విమానాలనుండి ప్రయాణాలు సాగుతుండగా (అక్కడుండి చిత్రించిన) గంభీరమయిన సముద్ర దృశ్యాలు, ఎత్తయిన పర్వతపంక్తులు, తీర్చి దిద్దినట్లుండే కొండలు వుండువుచేసే మారనిధుల చిత్రీకరణ, నీనులకు విందు జేసే పాటలు, ఇలాంటి వాటిని రంగు రంగులలో రంగరించిన చిత్రం పచ్చి ఫిలిమ్సువారి "హాంగ్ కాంగ్."

ఇంతమంచు ఇదేమో స్థలాలోనున్న "సింగపూర్" కంటే కూడా యిది మరింత హుషారుగా, మజాగా కాలక్షేపం చేయించే చిత్రమని చెప్పాలి.

ఇది పేరుకుఅపరాధ పరిశోధకచిత్రాలయినా, నిజానికికథంటే హెచ్చుగా పాటలు, సంగీతం, మనోహర దృశ్య చిత్రీకరణ, నృత్యాలు ప్రధానంగా వుంటాయి. అందువల్ల యిది మిగతా వారికికూడా యిష్టకరంగా వుంటాయి.

చెప్పటానికి కథ ఆశ్రయ వుండదు. ఇండియాలో సింగ్ (కె. ఎన్. సింగ్) అనే (బంగారు, వజ్రాలు, కరెన్సీల) దొంగపారి పుంటాడు. బక్షీ (అశోక్‌కుమార్) అనే పోలీసు ఇంటలిజెన్సు ఆఫీసర్‌కు ఈ దొంగలముఠాను పట్టుకొనే బాధ్యత అప్పగించబడింది. ఈ సందర్భంగా ఈ ముఠా మనదగ్గర రంగూన్, సింగపూర్, బాంకాక్, హోంకాంగ్‌లకుమధ్య కాంట్రాక్టులుంటుంది, ఆఫీసర్ కూడా వారిని వెంటాడుతాడు.

ఆ సందర్భంలోనే సింగ్ ముఠాస్థావరం లో ఉన్న రీటా అనే వర్తకి (బి. సరోజాదేవి) తో బక్షికి స్నేహం కలిగి గాఢమౌతుంది. కడకు ఈముఠా హాంగ్ కాంగ్‌లో దొరుకుతుంది.

పట్టుబడే ముందు కొట్లాటు, స్టీలుకుర్చీలు, హెలికాప్టర్ల పోరాటాలు ఇత్యాదయః డిటోడిటో అంతా మామూలే.

అశోక్ కుమార్, సరోజాదేవి, కె. ఎన్. సింగ్, హెలెన్, ఓం ప్రకాశ్‌లుహాస్యోచితంగానటించారు.

లిల్లీ, లిలోల నాట్యాలు ఈ చిత్రాని కొక విశేషం. సరోజ నృత్యాలుకూడా బాగున్నాయి. ఒ.పి. నయ్యార్ మధురసంగీతం, ఈస్ట్‌మన్ కలర్ దృశ్య చిత్రీకరణ దీనిని మరింత రసవంతం చేశాయి. ఫోటోగ్రఫీని ప్రత్యేకంగా మెచ్చుకోవలసి వుంది. విదేశ చిత్రాల ఫొటోగ్రఫీకి మనవాళ్ళు ఏమీ తీసిపోరని చెప్పదగినంతగా చక్కగా ఫొటోగ్రఫీ వుంది.

సరోజాదేవివంటి తారతో జంటగా అశోక్‌కుమార్ వంటి వయోధికుణ్ని వేశారంటే, అందుకు కారణం ఊహించుకోగలం. కాని, హెలెన్‌కుజోడీగా ఓంప్రకాశ్‌ను చేయడం, సరసాలు చేయించటం రసయుక్తంగా యుండదేమో.

అయినా ఆగ్నేయాసియా దేశాలలోని సుందరదృశ్యాలను ఎంతో ముచ్చటగా చిత్రించిన ఈచిత్రం తప్పకుండా మాచి ఆనందించవలసినట్టిదే!

విడుదల: వాణీ ఫిలిమ్స్.



హెలెన్ ఫేరాస్ వారి 'మెహందీ లగే మేరే పాథ్'లో నందా, శశికపూర్

చిత్రనిర్మాణం ప్రణాళికా బద్ధంగా జరగాలంటే.....

చిత్ర నిర్మాణంలో చేయకపోయిన అవలక్షణాల్ని మూలంగా చాలమంది నర్చించుకున్నాం. అయితే ఫిలిం పరిశ్రమ పరిణామ దశల్ని సింహావలోకం చేస్తున్నపుడు సందర్భశుద్ధి వున్నంతవరకు మా తమే వీటిని వివరించాను. కాని యీ వారం శేషించిన అవలక్షణాల్ని వివరించుతాను. అంటే గాక వీటి మూలకంగా చిత్రాలలో, సహజత్వం - వాస్తవికత ఏ విధంగా తుడిచిపెట్టుకుపోతున్నవో కూడా తెలుసుకుందాం!

అగ్రతారల జులుం

వెనుక ఒకమారు మిత్రులు శ్రీ మిక్కిలినేని రాధా కృష్ణమూర్తిగారు "ప్రపంచములో కెమెరా వెళ్ళగల్గిన చోటికెల్లా సినిమా నటులు వెళ్ళాల్సి వుంటుంది. అంటే సినిమాల్లో జీవిత దృశ్యీకరణ, చాల విశాలంగా సహజంగా వుంటుందన్నమాటు" అని ఒక వ్యాసంలో పేర్కొన్నారు. కాని మన తెలుగు సినిమా దర్శక, నిర్మాతలు కెమెరాను, మద్రాసు స్టుడియోల నుండి కదిలిస్తే మీరు పెట్టిన ఒట్టు. ఒక విధంగా దర్శక, నిర్మాతల్ని నిందించి కూడా ప్రయోజనం అగుపించడంలేదు. ఈనాడు దక్షిణ భారత సినిమావారికి అవుట్‌డోర్ స్థలాలుగా మిగిలిపోయిన మైసూరు జిల్లాదావణం-తమిళనాడులోని పాతానూరు డాము గార్డెన్సు - తిరుపతి కొండలు, యీ మూడుచోట్లకు కూడా సకలంగా వెళ్ళి షూటింగు పూర్తి చేసేందుకు మన అగ్రతారలు తయారుగా లేరు. ఏమంటే తమకు పని ఒత్తిడి ఎక్కువగా వుందని, మద్రాసు స్టుడియోల్లోనే వేసిన నిర్జీవమైన ప్రకృతిదృశ్యం కల్గిన సెట్టులో అయితే లేక, నిర్మాతలు కిమ్మనకుండా ఈ పాపాల్ని భరిస్తున్నారు.

అగ్రతారల జులుం కేవలం యిలాంటి విషయాల్లోనేగాక, సాటి నటీనటులు కూడా చాల అపచారం జరుగుతూ వుంది. ఇందుమూలకంగా, ఒకరి బాధ్యతల్లో మరొకరు తలదూర్చడం-పరిస్థితులు కలుషితం కావడం మనం చూస్తూనే వున్నాము. "ఫలానా తారను మీరు బుక్ చేస్తే మీ చిత్రంలో నేను నటించను" అనేవారూవున్నారు. "ఫలానా తారను బుక్ చేస్తే నేను నటించుతాను" అనే మహానుభావులూ వున్నారు.

ఈ పోకళ్ళవలన చిత్ర పరిశ్రమ ఏ విధంగా, దిగజారిపోతున్నదో - పరిశ్రమలో ఏ విధంగా క్రమశిక్షణా రాహిత్యం అలుముకొంటున్నదో - ఎవ్వరూ ఆలోచించే పాపాన పోలేదు.

ఈలాంటి విషయాల్లో ఫిలింఛేంబర్ కూడా ఏమీ పట్టించుకోకపోవటం అగుపించడంలేదు. ఇప్పటికే, పరిస్థితులు చేతులు దాటిపోయినాయ! ఇప్పటికైనా దక్షిణ భారత ఫిలిం ఛేంబరు తమకు తాముగా పరిశ్రమలో పునర్శుద్ధరించాల్సిన క్రమశిక్షణ, ప్రవర్తనా నిబంధనావళి విషయమై కొన్ని నిర్దిష్టమైన మార్గాలు తయారుచేసి, నిర్మాతలు, నటీనటులు తదితరులు, తప్పనిసరిగా, అనుసరించేట్టు చూడ్డం-తక్షణ కర్తవ్యం. ఈ ప్రతిపాదన ఇదివరలో చాలమంది చేసివున్నారు.

చిత్ర నిర్మాణంలో పేపరువర్కు పాగేయ్యడు చిత్రానికి రంగ విభజన జరుగుతుంది. దీన్నే 'స్క్రీన్‌ప్లే' లేక 'సినాప్సిస్' తయారు చేయటం అని అంటాయి. ఇదొక్కటి కాకుండా పుగాని, తర్వాతగాని నటీనటులు, వివిధ సాంకేతిక శాఖాధిపతులు ఎన్నిక జరిగి, పెట్టుపైకి పోతాయి. 'స్క్రీన్‌ప్లే' పూర్తికాగానే మాటలు, పాటలు కూడా పూర్తిగా రచించబడ్డ తర్వాత పాటలు అవసరమైన మేర కిరణ్డింగు చేసుకొని-మరల పేపరుపైవున్న చిత్రాన్ని పూర్తిగా పునః పరిశీలించి పెట్టుపైకి పోవడం-సలక్షణమైన పద్ధతి. కాని తెలుగు ఫిలిం పరిశ్రమ, అదేమి దురదృష్టమోగాని, పెట్టుపైపోయి, 'సెట్'కు ఉపక్రమించే సమయంలో కూడా రచయితలు మాటలు వ్రాసివే, చెడ్డ విధానం అమలులోవుంది. అంటేగ్రాతల ఆర్థిక లేమి,అనుభవశూన్యత ఇందుకు ప్రధాన కారణాలు. ఈ సందర్భములోఇంకొక విషయం చెప్పకతప్పదు. ఈ నాడు సినిమారంగాన్ని, యమయాతనలకు గురిచేస్తున్న పదం ఒక్క, టే. అదే రెండక్షరాల పదం. "మూడ్". ఈ మూడ్ సరిలేక పోవటం మూలకంగా, అన్ని సిద్ధమైన ఎన్ని కాల్ షీట్స్ అగిపోయి పోయాయో, ఎంతమందినిర్మాతలు దివాలా తీసేందుకు ఆహ్వానం ఏర్పడిందో ఫిలిం పరిశ్రమ క్షుణ్ణంగా తెలిసిన వారికి ఎంతో వ్యాకులం కల్గిస్తుంది.

కాల్ షీట్ రెండు మూడు రోజులుండగానే - అధవా డైలాగు అసిస్టెంటుపోయి - ఫలానా పీనుకు మాటలు వ్రాసివ్వమని రచయితను ప్రాధేయపడ్డా, ఆ మాసం తనకుముట్టాల్సిన యిన్ స్టాల్ మెంటుపైకం ముట్టందే గాని కలం కాగితంపై పెట్టనంటాడు. ఎక్కడో బాధలు పడి పూర్తిగా కాకున్నా కొద్దిగానైనా పంపేసరికి పుణ్యకాలంకాస్తా సమీపిస్తుంది. అపుడు ఆదరాబాదరాగా రచయిత ఒక గుమస్తా లెక్కలు చేసినట్లుగా ఏవో డైలాగులు వ్రాసేస్తాడు. డైలాగు అస్తిత్వంటు అని పట్టుకొని ఎగాదిగి పెట్టుపైకి పోతాడు! మరి అక్కడ అది పొంకరూపు పూనింద నలవికాకుండా తుంటాయ! అగ్రతారలు తమ మాటల పుచ్చారణ తమకే మాత్రం సంతృప్తిగా లేకున్నా, ఇష్టపడినట్లు మార్చుకుంటారు. మరీ హాస్యనటుల విషయంలో రచయితవ్రాసినవైలాగులు పూర్తిగా పోయి - ఇతర విషయవంతమైన చిత్రాలలోని మాటల కూర్పుగా వాక్యాలు మిగిలిపోతాయ! మరీ చింతించదగ్గ విశేషమేమంటే తీరే గాక, దర్శక, నిర్మాత తాలూకు బంధుమిత్రులు ఎవర్నా సెట్టుపైన వుంటే వారిసలహా మేరకూడా మార్పులు జరిగే సంఘటనలు లేకపోలేదు. ఈ స్థితిలో చిత్రాలు కళాత్మకంగా పూర్తిగా వుండాలని ఆశించడం కూడా ఒక విధమైన వెర్రేమో అనిపిస్తుంది.

అనుకరణ, అనువాద చిత్రాల అలజడి

ఇటీవల ఫిలిం పరిశ్రమలోకేసిన కెరటాలలో ఇదొకటి. పూర్తిగా లక్ష్యాలను ప్రభావితంగా వివిధ ప్రాంతాల, భాషల ప్రజల మధ్య సమైక్యతకుపకరించే - పరభాషా చిత్రాలను అనువాదం చేయకోరడం సమంజసమే. కాని కేవలం వ్యాపార దృష్టితో ప్రతిబింబిస్తూ - తామరతంపరగా అనువాద చిత్రాలు వెలువడటంవిండాకోనవీయం. తమిళంనుండి అనువదింపబడే అధిక సంఖ్యాక చిత్రాలు - కేవలం నగర జీవితాన్ని చిత్రించేదిగా వుంటాయ! కాని మన ఆంధ్రదేశంలో అలాంటి చిత్రాలలోని సంస్కృతీ, సాంప్రదాయాలకు స్థానం అంతగా వుండదు. అసలు తమిళ నిర్మాతలప్పటికి అంతా కూడా నగర ప్రజల మనస్తత్వాన్ని చిత్రించేదిగా వుంటుంది. తమిళ నాడులో "సిటిసన్" అనదగ్గ నగరాలు ఎక్కువ. అదేగాక, వారి చిత్రాల రాబడికూడా వారిపై ఆధారపడి వుంటుంది.

అలాంటి చిత్రాలు వాటి సంస్కృతికి భిన్నంగా తేలినంత పల్లెప్రజలు అధిక సంఖ్యాకులుగా వున్న ఆంధ్రదేశంలో సరిపోతాయా? అందుకే అనువాద చిత్రాలలో కూడా జానపద, పౌరాణిక చిత్రాలు మాత్రమే విజయవంతమవుతున్నాయ! సాంఘిక చిత్రాలు ఘోరంగా దెబ్బతింటున్నాయ!

ఇక-అనుకరణ చిత్రాలు ఇటీవల కాలంలో ఎక్కువగా వుంటున్నాయ. ఆంధ్ర ప్రజలు ఏలాంటి చిత్రాలను ఆదరిస్తారో, ఇదమిత్థమైన అభిప్రాయాలు ఏర్పరుచుకోలేని తెలుగు దర్శక నిర్మాతలు - ఇతర భాషల్లో విజయవంతమైన చిత్రాల కథలను తీసుకొని చిత్రనిర్మాణం సాగిస్తున్నారు. కాని వీరి సిద్ధాంతరీత్యా కూడా, అలా నిర్మింపబడ్డ అన్ని చిత్రాలు విజయవంతం కాలేదే? ఈచెడ్డ విధానం మూలకంగా-రచయితల్లోగాక, ఒక విధంగా నటీనటుల్లో సృజనాత్మక శక్తి నశించిపోతూవుంది. రచయిత కేవలం గుమస్తాగా డైలాగులు వ్రాసేస్థితికి దిగజారేడు.

నేడు సాగుతున్న ఈపాడు పద్ధతిని పరిశీలిస్తే - తెలుగులోని కథా సాహిత్యాన్ని గురించి, తెలుగు దర్శక, నిర్మాతలకు ఇసుమంతైనా తెలిసినట్లు లేదు. అంతేగాక సినిమా రంగంలోనే జీవిస్తున్న శ్రీ సదాశివబ్రహ్మం లాంటి రచయితల కథా కల్పనా శక్తి ఎవ్వరికీ అర్థమగునట్లు గోచరించడం లేదు.

ఈ అరిస్టాలన్నీట్నీ సూక్ష్మంగా పరిశీలిస్తే ముందుచూపు గాని ప్రక్కచూపు గాని చూడనొల్లక, బాక్సాఫీసు సూత్రాలుగా అల్లుకొన్న వట్రంనుండి బయటపడేందుకు యివ్వగింపక-కేవలం ఒక గాడిన పడిపోయిన గానుగ ఎద్దు బ్రతుకులా జీవిస్తున్నట్లు కన్పిస్తున్నారు. పాపం కలిమంచుగాక!

వచ్చేవారం డిస్ట్రిబ్యూషన్‌లో వున్న లోపాలను తెలుసుకుందాం!

'తల్లీ - బిడ్డా'

త్వరలో విడుదల కానున్న ర